JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 17-06-2026
Medchal - Malkajgiri । Wednesday 17-06-2026
Follow: jayabherinews
సంపుటి : 03 । సంచిక : 16
పేజీలు : 8 । వెల : 5
Vol. 03 । Issue 16 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com





## మంజూరు చేసిన రుణం మరింత జాప్యం

- ఒప్పంద ప్రక్రియ మేరకు అన్నింటినీ పూర్తి
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో వీలైనంత త్వరగా ఒక సమావేశాన్ని ఏర్పాటు
- నగరంలో ఏడు కారిడార్లను కవర్ చేస్తూ దాదాపు రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో 122.9 కి. మీ మేరకు విస్తరణ

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ మెట్రో ఫేజ్ II విస్తరణ చేపట్టడానికి, మెట్రో ఫేజ్ I స్వాధీనం కోసం తెలంగాణ ప్రభుత్వం ముందస్తు షరతులన్నింటినీ పూర్తి చేసిన నేపథ్యంలో ఈ అంశాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లి ఒప్పంద నిబంధనల మేరకు మంజూరైన నిధులను ఐఆర్ఎఫ్‌సీ నుంచి వెంటనే విడుదల చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఆ మేరకు ముఖ్యమంత్రి బహిరంగ లేఖ రాశారు. మెట్రో స్వాధీనం కోసం అమలులో ఉన్న ఆర్థిక ఒప్పందాల ప్రకారం, IRFC అంగీకరించిన మేరకు తొలి విడత రుణాన్ని 2026 జూన్ 15వ తేదీన విడుదల చేయాల్సి ఉందని, అందుకోసం ప్రభుత్వం ముందస్తు షరతులను ...మిగతాది 2 లో


# సినీ పరిశ్రమకు డ్రగ్స్ సరఫరా..?




- తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్‌పై ఈగల్ ఫోర్స్ మెరుపుదాడులు
- బయటపడ్డ సినీ పరిశ్రమ లింకులు..?
- పట్టుబడిన వారిలో 14 మందికి గంజాయి వినియోగించినట్లు పరీక్షల్లో నిర్ధారణ
- బెంగళూరు, గోవా ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ రవాణా జరుగుతున్నట్లు సాంకేతిక విశ్లేషణ
- చక్రపాణి, హర్షిత్ రెడ్డి పేర్లపై ఉన్న బ్యాంకు ఖాతాలకు రూ.3.13 లక్షలకు పైగా బదిలీ

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈగల్ ఫోర్స్ మరో కీలక ఆపరేషన్ నిర్వహించింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఒకేసారి ప్రత్యేక దాడులు చేపట్టిన అధికారులు డ్రగ్స్, గంజాయి వినియోగిస్తున్న 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్‌ను బలహీనపరచడంతో పాటు డిమాండ్‌ను తగ్గించడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు. పట్టుబడిన వారిలో 14 మందికి గంజాయి వినియోగించినట్లు పరీక్షల్లో నిర్ధారణ కాగా, మరో వ్యక్తికి గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాల వినియోగం కూడా పాజిటివ్‌గా తేలింది. విచారణలో భాగంగా అందరూ డ్రగ్స్ వినియోగించిన విషయాన్ని అంగీకరించినట్లు ఈగల్ ఫోర్స్ తెలిపింది. అనంతరం వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి డీఅడిక్షన్ సెంటర్లకు తరలించినట్లు వెల్లడించింది. కాగా, దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గోవాలోని వగటోర్ బీచ్ ప్రాంతంలో హాస్టల్‌ను కేంద్రంగా చేసుకుని ఓ ముఠా కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్డీ, హ్యాష్ ఆయిల్ వంటి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నట్లు ఈగల్ ఫోర్స్ గుర్తించింది. బెంగళూరు, గోవా ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ రవాణా జరుగుతున్నట్లు సాంకేతిక విశ్లేషణలో తేలిందని అధికారులు తెలిపారు. అంతేకాకుండా, ఈ మాదకద్రవ్యాలను సినీ పరిశ్రమకు చెందిన కొంతమందికి కూడా విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. టెక్నికల్ అనాలిసిస్ ద్వారా మొత్తం 44 మంది డ్రగ్స్ వినియోగదారులను అధికారులు గుర్తించారు. వీరిలో హైదరాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రధాన డ్రగ్ పెడ్లర్లు నగరంలో అందుబాటులో లేకపోవడంతో వినియోగదారులపై దృష్టి సారించి ప్రత్యేక ఆపరేషన్ చేపట్టినట్లు ఈగల్ ఫోర్స్ పేర్కొంది. ఇందుకోసం 15 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో దాడులు నిర్వహించినట్లు తెలిపింది. విచారణలో మరో కీలక అంశం బయటపడింది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డి పేర్లపై ఉన్న బ్యాంకు ఖాతాలకు రూ.3.13 లక్షలకు పైగా బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. చక్రపాణి, హర్షిత్ రెడ్డి ఇప్పటికే 2019లో నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయిన నిందితులేనని పోలీసులు వెల్లడించారు. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా ఛేదించేందుకు దర్యాప్తును మరింత విస్తరించినట్లు ఈగల్ ఫోర్స్ తెలిపింది. రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ఇటువంటి ప్రత్యేక ఆపరేషన్లు కొనసాగుతాయని అధికారులు హెచ్చరించారు.




## జీ7 సదస్సులో భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం

- "కొత్త భాగస్వామ్యాల నిర్మాణం – అంతర్జాతీయ ఐక్యత పునరుద్ధరణ" అనే అంశంపై నిర్వహించే ప్రత్యేక సమావేశం
- జీ7, జీ20, వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ వంటి అంతర్జాతీయ సమావేశాల ద్వారా గ్లోబల్ సౌత్ దేశాల స్వరాన్ని భారత్ బలంగా వినిపిస్తోంది

**జయభేరి, న్యూఢిల్లీ :**

ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన ఆర్థిక శక్తుల సమూహమైన జీ7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌లోని ఎవియన్ నగరానికి చేరుకున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ సదస్సుకు హాజరవుతున్న మోదీ, తన రెండు దేశాల పర్యటనలో చివరి దశగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అంతర్జాతీయ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, భద్రత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాలపై చర్చలు జరిగే ఈ సదస్సులో భారత్ మరోసారి తన ప్రాధాన్యాన్ని చాటుకోనుంది. ఈ ఏడాది జీ7 సమావేశంలో భారత్ పాల్గొనడం మొత్తం 13వసారి. ప్రధానమంత్రి మోదీ వరుసగా ఏడోసారి ఈ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇది ప్రపంచ వ్యవహారాల్లో భారత్‌కు పెరుగుతున్న గుర్తింపు, ...మిగతాది 2 లో

## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో ఏపీదే పేటెంట్



- సింగపూర్ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు పిలుపు
- సింగపూర్ పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్‌ను, ముఖ్యంగా రాజధాని అమరావతిని తమ రెండో నివాసంగా ఎంచుకోవాలి

**జయభేరి, విజయవాడ, జూన్ 16 :**

సింగపూర్ నుంచి పెట్టుబడులను రాబట్టడం సీఎం చంద్రబాబుకి కొట్టిన పిండి. ఇదివరకు చాలాసార్లు ఆయన ఇది చేశారు. ఇప్పుడు మరోసారి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఈ టూర్ గ్రాండ్ సక్సెస్ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనలో రెండో రోజు అత్యంత కీలకమైన సమావేశాల్లో పాల్గొన్నారు. విశాఖపట్నంలో నిర్వహించ తలపెట్టిన సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు సన్నాహకంగా సింగపూర్‌లో నిర్వహించిన బిజినెస్ రోడ్ షోలో సీఎం ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ...మిగతాది 2 లో




## ఓ వైపు ఎండలు.. మరో వైపు వానలు

- తెలుగు రాష్ట్రాల్లో వింత వాతావరణం
- ఏపీలో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు.. కొన్నిచోట్ల తీవ్రమైన ఎండలు
- 19 నుంచి వారం రోజులు భారీ వర్షాలు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 16 :**

గాణ ప్రభుత్వం అప్రమత్తం అయింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించడం కంటే, వాటి ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి నివారణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు రెవెన్యూ, విపత్తుల నిర్వహణ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో సాయంత్రం తరువాత ఒకట్రెండు చోట్ల వర్షం పడే అవకాశం ఉందని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. ఎల్ నినో ప్రభావంతో జూన్ 15 దాటినా కూడా ఏపీ, తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంకా తెలుగు రాష్ట్రాల్లో ఏసీలు, కూలర్లు వాడుతుండటమే అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు.

**19 నుంచి వారం రోజులు భారీ వర్షా లు**

ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా విస్తరిస్తున్నాయి. బుధవారం, గురువారాల్లో ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో పలుచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. జూన్ 19వ తేదీ నుంచి తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని, వారం రోజులపాటు ఈ ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేసినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. జూన్ 1 నుంచి జూన్ 15 వరకు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 54.9 మిల్లీమీటర్లు నమోదు కావాల్సి ఉండగా.. ప్రస్తుతం 10 శాతం లోటుతో 49.2 మి.మీ నమోదైందని తెలిపారు. భారీ వర్షాల హెచ్చరికలతో అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ ...మిగతాది 2 లో



## ఐఏఎఫ్ అధికారి భార్యపై ఆమె స్నేహితుడి దారుణం

- బ్లాక్‌మెయిల్, బలవంతపు మతమార్పిడి
- బ్లాక్ మ్యాజిక్ చేసి హోటల్‌లో పలుమార్లు..

**జయభేరి, ముంబై, జూన్ 16 :**

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారి భార్య తనపై అత్యాచారం, బ్లాక్‌మెయిల్, బలవంతపు మతమార్పిడి జరిగినట్లు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు ప్రధాన నిందితుడు అయాజ్ మదారేతో పాటు అతని సహచరుడు అమీన్ షేక్‌ను అరెస్టు చేశారు. మతమార్పిడి కార్యక్రమంలో పాత్ర ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక మౌలానా కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఎఫ్ఐఆర్ ప్రకారం.. 2025 ఫిబ్రవరి 8న ఒక హోటల్‌లో అయాజ్ మదారే బాధితురాలి పానీయంలో మత్తుమందు కలిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆమె స్పృహ కోల్పోయిన సమయంలో అభ్యంతరకర ఫోటోలు, వీడియోలు తీసి, వాటిని భర్తకు పంపిస్తానని, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తానని బెదిరిస్తూ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ బెదిరింపులతో పలుమార్లు లైంగిక దాడికి పాల్పడటమే కాకుండా, సుమారు రూ.4 లక్షలు వసూలు చేసినట్లు బాధితురాలు ఆరోపించింది. ఈ కేసులో వైరల్‌గా మారిన ఒక వీడియో కీలక ఆధారంగా మారింది. వీడియోలో బాధితురాలు ఏడుస్తూ తనను వదిలేయాలని ...మిగతాది 2 లో

# నూతన విద్యా విప్లవానికి శ్రీకారం

- "తెలంగాణ పబ్లిక్ స్కూల్" ఆరంభం మాత్రమే

**జయభేరి, రంగారెడ్డి జిల్లా :**




విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను సరికొత్త దిశలో నడిపించడానికి ప్రజా ప్రభుత్వం తొలి అడుగుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌కు నాంది పలికింది. తన డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆరుట్లలో ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అత్యాధునిక వసతులతో రూపొందిన టీపీఎస్ తెలంగాణ విద్యా రంగంలో నూతన విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టనుంది. ముఖ్యమంత్రి ఉదయం 9:30 గంటలకు ఆరుట్లకు చేరుకుని తెలంగాణ పబ్లిక్ స్కూల్ పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. అనంతరం పాఠశాలలోని అత్యాధునికంగా తీర్చిదిద్దిన డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్స్, డైనింగ్ హాల్, క్రీడా మైదానాలను పరిశీలిస్తారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేస్తారు. అనంతరం అక్కడ నిర్వహించే సభలో ప్రసంగిస్తారు. రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి విద్యారంగ బలోపేతానికి సూచనలు తీసుకున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆకునూరి మురళి, సభ్యులు పీఎల్ విశ్వేశ్వర్ రావు,, డాక్టర్ చారకొండ వెంకటేష్, జోష్నా శివారెడ్డి ల ప్రత్యేక పర్యవేక్షణలో ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ రూపుదిద్దుకుంది. ఇక్కడ నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందుతుంది. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసానికి సమాన ప్రాధాన్యమిస్తున్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌లో విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం, ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందించనున్నారు. ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన జరగనుంది. ఆధునిక బోధనా పద్ధతులు, సాంకేతిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా తెలంగాణ విద్యకు రోల్ మోడల్‌గా ఈ స్కూల్ రూపుదిద్దుకుంది.

తెలంగాణ పబ్లిక్ స్కూల్ పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రభుత్వం నాలుగు పాఠశాలలను ఎంపిక చేసింది. మొదటి విడతలో రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్ల, మంచాల పాఠశాలలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వంగూరు, పోల్కంపల్లి పాఠశాలలను ఎంపిక చేశారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాన్సెప్ట్‌ను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు ప్రజా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. రాష్ట్రంలో దశలవారీగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ వాతావరణం కనిపిస్తోంది. ఆధునిక వసతులు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, విద్యార్థులకు విశాలమైన ప్లేగ్రౌండ్స్, ల్యాబ్స్, గాలివెలుతురు పుష్కలంగా ఉండే తరగతి గదులు, లైబ్రరీ, జిమ్, డైనింగ్ హాల్స్‌తో పాటు క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నిస్, క్యారమ్స్ వంటి ప్రతి క్రీడకు సంబంధించిన మైదానాలు, వసతులు ఏర్పాటు చేశారు. ఆయా క్రీడలకు ప్రత్యేక శిక్షకులను కూడా విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ఆరుట్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడానికి ప్రభుత్వం అయిదు స్కూల్ బస్సులను ఏర్పాటు చేసింది. దీంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువుతున్న పిల్లలను సైతం టీపీఎస్‌లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో మొత్తం 1,814 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రీప్రైమరీ విభాగంలో 150 మంది, ప్రైమరీ స్కూల్‌లో 600 మంది, హైస్కూల్ రెండు బ్లాకుల్లో కలిపి 800 మంది, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 160 మంది, రెండో సంవత్సరంలో 104 మంది విద్యార్థులు ఉన్నారు. తల్లిదండ్రుల నుంచి పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోలేక 'నో అడ్మిషన్' బోర్డు పెట్టాల్సిన పరిస్థితి టీపీఎస్‌లో నెలకొంది. ప్రభుత్వ విద్యను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ఆరుట్లలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ రాష్ట్ర విద్యా చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది.



## మహిళలు ఆర్థిక రాజకీయంగా అభివృద్ధి చెందాలి

**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 15 :**

మహిళలు సామాజికంగా, రాజకీయంగా,ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం యాదగిరిగుట్ట మండల మహాసభ మునికుంట్ల నర్సమ్మ అధ్యక్షతన యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని గుండ్లపల్లిలో జరిగింది. చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, మహిళలకు భారత దేశంలో రక్షణ లేకుండా పోయిందని, ఎక్కడ చూసినా మహిళలపై లైంగిక దాడులు, హింస, వరకట్నం చావులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మణికుంట్ల నర్సమ్మ, ఆరె పుష్ప, గడ్డం యాదమ్మ,ఉట్కూరు బాలమణి, ఒగ్గి ఉపేంద్ర, గుండు మమత, కొన్నె లక్ష్మి, బొజ్జ రేణుక, కొన్నె ముత్తమ్మ, దొమ్మట జయమ్మ, గౌటి రాజేశ్వరి, వేముల శ్రావణి, బండి లావణ్య, రాచకొండ భాగ్యమ్మ, రావుల విజయలక్ష్మి, భువనగిరి భాగ్యమ్మ, స్వర్గం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలుగా మునికుంట్ల నరసమ్మ, అధ్యక్షురాలిగా ఆరె పుష్ప, ఉపాధ్యక్షురాలుగా ఉగ్గు ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శిగా గడ్డం యాదమ్మ, సహాయ కార్యదర్శిగా గౌటి రాజేశ్వరి, కోశాధికారిగా ఆలేటి గంగమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సకాలంలో వేతనాలు చెల్లించాలని, బకాయిలు

- వెంటనే చెల్లించాలని కోరుతూ.. మహాత్మునికి వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు



**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 15 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు వాగ్దానాలు నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ మంగళవారం మహాత్మాగాంధీ విగ్రహానికి తమ వినతిపత్రం సమర్పించారు. అంగన్ వాడీలకు, హెల్పర్స్ ప్రతి నెల 1వ తేదీన జీతాలను ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలోని 15,000 పోస్టులను భర్తీ చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18,000 వేతనం పెంచాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, 24 రోజుల సమ్మె వేతనాలు, మినీ టీచర్స్ 11 నెలల ఏరియ ర్స్, 2021 జులై, అక్టోబర్, నవంబర్ మూడు నెలల పిఆర్సి ని ఏరియల్స్ వెంటనే చెల్లించాలని, 2017 సంవత్సరం నుండి టీఏలు డిఏలు ఇంక్రిమెంట్ ఇంచార్జి అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సీసా శ్రీనివాస్, అనురాధ,లక్ష్మి,సత్తమ్మ మంజుల,శోభ,సుజాత, సునీత, రమాదేవి, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 16 :**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మహిళా గ్రామ శాఖ అధ్యక్షులను నియమించారు. ఇబ్రహీంపురం అధ్యక్షురాలుగా దోర్నాల కావ్య, ఉపాధ్యక్షురాలుగా నాగారం స్వప్న దత్తాయపల్లి అధ్యక్షురాలుగా గాదే మాధవి, ఉపాధ్యక్షురాలుగా కొడాలి భవాని, గుజ్జవానికుంట తండా అధ్యక్షురాలుగా గుగులోతు జ్యోతి, ఉపాధ్యక్షురాలుగా గుగులోతు విజయ, వేల్పుపల్లి అధ్యక్షురాలుగా కోరెళ్ళ భాగ్యమ్మ, ఉపాధ్యక్షురాలుగా ఇటికాల మధున, వెంకటాపూర్ అధ్యక్షురాలిగా పిప్పర బోయిన అరుణ లను ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐ భాస్కర్ రెడ్డిని సన్మానించిన ఆర్యవైశ్య యూత్ నేతలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర కు నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్ఐ భాస్కర్ రెడ్డిని మంగళవారం స్థానిక ఆర్యవైశ్య యూత్ నేతలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కు శాలువా కప్పి వారు సన్మానించారు.



## బాలాంజనేయ స్వామికి పూజలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ సమీపంలోనున్న రాంనగర్ లోని శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్ర యుక్తంగా స్వామివారిని అలంకరించి దేవస్థానం అర్చకుడు రాజమూరి హనుమేష్ చారి ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. వివిధ అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విశేష దినోత్సవ సందర్భంగా స్వామివారి మూల విరాట్ ను సర్వాంగ సుందరంగా అలంకరించారు.


## భాస్కర్ రెడ్డిని సన్మానించిన మైనార్టీ నేత



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎస్ఐ భాస్కర్ రెడ్డిని మంగళవారం స్థానిక మైనార్టీ నేత, జిఎంఆర్ యువసేన నాయకుడు సయ్యద్ జకీ సన్మానించారు. దేవరకద్రకు బదిలీపై వచ్చిన ఎస్ఐ భాస్కర్ రెడ్డిని జకీ శాలువా కప్పి సన్మానించారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- విద్యుత్ అధికారులతో సమావేశమైన యాదగిరిగుట్ట
- మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణి -భరత్ గౌడ్

**జయభేరి, యాదగిరిగుట్ట :**

వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్‌గౌడ్ సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు. వర్షాలు,ఈదురుగాలుల వల్ల విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తక్షణమే మున్సిపల్ సిబ్బంది సహాయంతో తొలగించాలని, యాదగిరిగుట్ట పట్టణంలోని వంగిపోయిన,తుప్పు పట్టిన ఇనుప విద్యుత్ స్తంభాలను గుర్తించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు.

ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడినా,స్తంభాలు విరిగిపడినా నిమిషాల వ్యవధిలోనే స్పందించి విద్యుత్ సరఫరా నిలిపివేసేలా 24 గంటల అత్యవసర బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఎక్కడా లూజ్ వైర్లు వేలాడకుండా చూడాలని, వీధి దీపాల స్విచ్ బాక్సులకు ఇన్సులేషన్ సరిగ్గా ఉండేలా లైన్‌మెన్లు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడే సమయంలో విద్యుత్ స్తంభాల కింద నిలబడకూడదని, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గరకు వెళ్లవద్దని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉంటే తక్షణమే విద్యుత్ శాఖ వారికి సమాచారం అందించాలని కోరారు.

ఈ సమావేశంలో విద్యుత్ ఏఈ సురేంద్ర నాయుడు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బరిగె రమ్య రామచందర్ తో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, విద్యుత్ సబ్ ఇంజనీర్లు, ఏరియా లైన్‌మెన్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్

**జయభేరి, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 15 :**



యాదాద్రి భువనగిరి జిల్లాలోని జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని పర్యాటక రంగ అభివృద్ధికి చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని మంగళవారం ఆమె పరిశీలించారు. యాదగిరిగుట్ట కొండపైన హరిత హోటల్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులు పరిశీలించి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి, ఆ ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు,ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు,పర్యాటక ఆకర్షణగా మరింత అభివృద్ధి చేసే అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బస్వాపూర్ ప్రాజెక్టును స్థానిక అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ప్రకృతి అందాలను వినియోగించుకొని పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆమె వెంట పర్యాటక శాఖ డైరెక్టర్ రంజిత్ నాయక్, ఆర్కియాలజీ డైరెక్టర్ అర్జున్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత తహశీల్దార్లు, జిల్లా యువజన, క్రీడల అధికారి, జిల్లా పర్యాటక శాఖ ఇంచార్జి అధికారి చిలుకూరు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**యాదగిరీశుడిని దర్శించుకున్న వాణి ప్రసాద్...**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా, యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామి వారి లడ్డు ప్రసాదం,జ్ఞాపికను అందజేశారు.


# నమో GenZ కాన్‌క్లేవ్ పోస్టర్ ఆవిష్కరించిన డా ఖాళీ ప్రసాద్

**జయభేరి, పరకాల, జూన్ 16:**

బీజేపీ పరకాల కార్యాలయంలో పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, సమక్షంలో, జిల్లా నమో యువ కన్వీనర్ కాసర్ల రుత్విక్ రెడ్డి ఆధ్వర్యంలో "నమో GenZ కాన్‌క్లేవ్*" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. కాళీ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, జూన్ 18వ తేదీ ఉదయం 10 గంటలకు హనుమకొండలోని సత్యం కన్వెన్షన్ హాల్‌లో నమో GenZ కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గణేష్ హాజరుకానున్నారని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ సుపరిపాలన, యువతకు లభిస్తున్న అవకాశాలు, మాదకద్రవ్యాల రహిత జీవనం, దేశ వ్యతిరేక శక్తులు యువతను ఎలా తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయనే అంశాలపై ఈ కాన్‌క్లేవ్‌లో చర్చించనున్నట్లు తెలిపారు. యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




డా. కాళీ ప్రసాద్ మాట్లాడుతూ.. భారీ సంఖ్యలో యువత ఈ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. దేశ యువతలో అత్యధికులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని, నమో కాన్‌క్లేవ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా నమో యువ కన్వీనర్ కాసర్ల రుత్విక్ రెడ్డి మాట్లాడుతూ.. యువత అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, నూతన ఆదాయపు పన్ను విధానం వంటి అనేక సంస్కరణలను తీసుకువచ్చిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి, యువ వికాసం వంటి హామీలను అమలు చేయడంలో విఫలమై యువతను మోసం చేసిందని విమర్శించారు. దేశభక్తి, అభివృద్ధి, అవకాశాల పట్ల GenZ తరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తోనే ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా. సంద్ర మధు, కౌన్సిలర్లు కుక్కల విజయ్, పూర్ణాచారి, జిల్లా నాయకులు ఎర్రం రామన్న, మండల ప్రధాన కార్యదర్శి సంగ పురుషోత్తం, కొలనుపాక భద్రయ్య, నారాయణదాసు, వేముల ఆంజనేయులు సదారని, వెండిశెట్టి శారద, మెంతుల సురేష్, సంఘ నరేష్, పరకాల బీజేవైఎం నాయకులు సిద్ధు, రవివర్మ గారు, శివ, మహేష్, సోను, హరికృష్ణ తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్‌గా కుక్కల విజయ్ నియామకం

**జయభేరి, పరకాల, జూన్ 16:**

మంగళవారం పరకాల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో, పార్టీ పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పగడాల కాళీ ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా, పరకాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా కుక్కల విజయ్ కుమార్ ని నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఈ నియామకంపై పార్టీ నాయకులు మాట్లాడుతూ, కుక్కల విజయ్ కుమార్ కి ప్రజా సమస్యల పట్ల, ఆయనకున్న చిత్తశుద్ధి పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నాయకత్వంలో పార్టీ మరింత క్రియాశీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కౌన్సిలర్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ ఏడవ వార్డులో స్విమ్మింగ్ పూల్ సమీపంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కార్యక్రమాలను వార్డు కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా మురుగునీటి పారుదల సక్రమంగా జరిగే విధంగా ఈ పనులు చేపడుతున్నామని తెలిపారు. డ్రైనేజీ సౌకర్యాలు మెరుగుపడడం ద్వారా ప్రజలకు ముఖ్యంగా వర్షాకాలంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడడంతో పాటు దోమల వ్యాప్తి అంటూ వ్యాధుల సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు వార్డు నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 2026–2027 విద్యా సంవత్సరానికి మూడవ విడత



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల 2026-2027 విద్యా సంవత్సరానికి ఆయా కోర్సుల్లో మూడవ విడత June 22 వరకు పొడిగించడం జరిగింది. కావున విద్యార్థినులు దోస్త్ వెబ్ సైట్ లో ఐడి క్రియేట్ చేసి కళాశాలను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. హరిప్రియ, అధ్యాపక బృందం తెలియజేశారు. కళాశాలలో BA, BCOM (computer applications& G), BSC (Life science & Physical science) గ్రూప్స్ లో సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్ పూర్తయిన గిరిజన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తవకలాపూర్ ప్రభుత్వ బడిలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ




**జయభేరి, గుండ్లపల్లి (డిండి) :**

గుండ్లపల్లి మండల పరిధిలోని తవకలాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు (హెచ్.ఎం) K. సదానంద రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, మౌలిక వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ తవక్లాపూర్ హెడ్మాస్టర్ డి. రాజేందర్ రెడ్డి, పాఠశాల చైర్మన్లు నూనె రాములమ్మ, ఎలిమినేటి బక్కమ్మ, వార్డు సభ్యులు సంపంగి శ్రీను, మద్దెల అనంతమ్మ, వంకేశ్వరం చంద్రయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నియమాలకు కట్టుబడి ఉండాలి

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 16 :**

పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలంలో పలు గ్రామాల్లో గ్రామ కమిటీ అధ్యక్షులు నియమించారు. ఇబ్రహీంపురం గ్రామ అధ్యక్షునిగా మెండు రామ్మోహన్ రెడ్డి, దత్తాయిపల్లి అధ్యక్షునిగా ధ్యాన బోయిన ప్రవీణ్, వేల్పుపల్లి అధ్యక్షులుగా జేరిపోతుల నరేందర్, గుజ్జవానికుంట తండా అధ్యక్షునిగా గుగులోతు చందర్ నాయక్, వెంకటాపూర్ అధ్యక్షునిగా వేముల దశరథ ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని అభివృద్ధి పనులు, సంక్షేమలను ప్రతి పేదోడికి చేరేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు చాడ భాస్కర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు



ధనావత్ భాస్కర్ నాయక్, బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల అయిలయ్య, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు ఐనాల మహేందర్ రెడ్డి, సర్పంచ్లు జేరిపోతుల కరుణాకర్, గుండా సిద్ధులు, గూగులోత్ ధూప్సింగ్ నాయక్, కర్రే మాధవి కరుణాకర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పనగట్ల సుదర్శన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు రమేష్, ఉప సర్పంచ్లు శివ రాములు, జెట్ట కిషన్, ఉదయ్ రెడ్డి, సిద్ధులు నాయకులు సముద్రాల వెంకటేష్, ఎరుకల వెంకటేష్ గౌడ్, దేవరుప్పల మల్లేష్, రాజులు గౌడ్, రాగుల శ్రీను, లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అభిజీత్ దీప్కే పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- తెలంగాణ విద్యావంతుల వేదిక డిమాండ్
- రాష్ట్ర కోశాధికారి టీజీ శ్రీనివాస్

**జయభేరి, షాద్ నగర్, జూన్ 16 :**

సిజెపి యొక్క ప్రధాన డిమాండ్ అయినా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణం రాజీనామా చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక డిమాండ్ చేస్తుంది. నీట్ ప్రశ్న పత్రం లీక్ కారణంగా ఐదు మంది విద్యార్థులు ఆత్మహత్య కారణమైన కేంద్ర విద్యా శాఖ బాధ్యత వహించాలి. కేంద్ర విద్యా శాఖ అధిపతి అయినా ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే నైతిక జవాబు తారీతనాన్ని ఈ దేశ ప్రజలకు బాధ్యత వహించాలని కోరుతున్నాము. సిజెపి అధ్యక్షుడు పై దాడి చేసిన ఇద్దరు నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర తెలంగాణ విద్యావంతుల వేదిక డిమాండ్ చేస్తుంది. టీజీ శ్రీనివాస్ రాష్ట్ర కోశాధికారి, తెలంగాణ విద్యావంతుల వేదిక.

# రైతులు తొందర పడి విత్తనాలు వేయొద్దు

- గందె వెంకన్న, డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు
- ఎండ తీవ్రత నేపథ్యంలో ముందస్తు విత్తనాల పై రైతులకు హెచ్చరిక
- తగిన వర్షాలు కురిసే వరకు వేచి చూడాలని సూచన

**జయభేరి, పరకాల, జూన్ 16:**



ప్రస్తుతం పరకాల ప్రాంతంలో కొనసాగుతున్న తీవ్ర ఎండలు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో రైతులు ముందస్తుగా విత్తనాలు వేయకుండా జాగ్రత్తలు పాటించాలని పరకాల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా పరకాల పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 38 నుంచి 39 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదవుతున్నాయనిబయట ఉష్ణోగ్రత 43 డిగ్రీలకు పైగా ఉంటోందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు ఆలస్యమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు తొందరపడి విత్తనాలు విత్తడం వల్ల తీవ్ర నష్టాలు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం నేలలో తగిన తేమ లేకపోవడంతో విత్తనాలు మొలకెత్తడానికి అవసరమైన అనుకూల పరిస్థితులు లేవని వివరించారు. నేలలో కనీసం నాలుగు నుంచి ఐదు అంగుళాల లోతు వరకు తేమ, చల్లదనం ఉన్నప్పుడే విత్తనాలు సక్రమంగా మొలకెత్తుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం నేల పైభాగం పూర్తిగా పొడిగా ఉండటంతో పాటు లోపల కూడా అధిక వేడి కొనసాగుతోందని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా పత్తి, సోయాబీన్, పెసర, కంది వంటి పంటల విత్తనాల్లో మొలక శాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. 38 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నేల ఉష్ణోగ్రత ఉన్న పరిస్థితుల్లో విత్తనాల జీవశక్తి దెబ్బతిని మొలక శాతం 30 నుంచి 40 శాతం వరకు తగ్గిపోతుందని చెప్పారు. మొలకలు రాకపోతే రైతులు మళ్లీ భూమిని దున్నడం, తిరిగి విత్తనాలు కొనుగోలు చేయడం, కూలీలను పెట్టుకోవడం వంటి అదనపు ఖర్చులు భరించాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీంతో ఎకరాకు రూ.2,500 నుంచి రూ.4,000 వరకు అదనపు భారం పడే అవకాశముందని, పంట సాగు కూడా 15 నుంచి 20 రోజులు ఆలస్యమవుతుందని వివరించారు. కనీసం 25 నుంచి 30 మిల్లీ మీటర్ల వర్షపాతం ఒకేసారి కురిసిన తర్వాతే విత్తనాలు విత్తడం ఉత్తమమని సూచించారు. అప్పుడు నేలలో తగిన తేమ ఏర్పడి విత్తనాలు ఏకరీతిగా మొలకెత్తడంతో పాటు పంట ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని, తెగుళ్ల సమస్యలు కూడా తగ్గే అవకాశముందని తెలిపారు. రైతులు మరో రెండు మూడు రోజులు ఓపిక పట్టి వాతావరణ శాఖ సూచనలను గమనించాలని, పొలంలో నాలుగు అంగుళాల లోతు వరకు మట్టి తేమను పరిశీలించిన తర్వాత మాత్రమే విత్తనాలు వేయాలని సూచించారు. వర్షాలు కురిసిన వెంటనే అవసరమైన విత్తనాల సరఫరాకు డీలర్ల వద్ద తగిన నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గందె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వ్యవసాయంలో తొందరపాటు నిర్ణయాల కంటే శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా పంట నష్టాలను నివారించవచ్చని, రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## శాలువాలతో సన్మానం చేస్తున్న కౌన్సిలర్లు



**జయభేరి, దేవరకొండ :**

సర్ (SIR) పై జరిగిన BRS దేవరకొండ BLO లా ముఖ్య కార్యకర్తల సమావేశనికి దేవరకొండ పట్టణం లో సాయి శివ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశాని విచ్చేసిన మాజీ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డికి నల్గొండ సూర్యాపేట జిల్లా లో (సర్) ఇంచార్జ్ RS ప్రవీణ్ కుమార్ కి BRS దేవరకొండ నియోజకవర్గ సభ్యత్వ కార్యక్రమం ఇంచార్జ్ చింతల వెంకటేశ్వర రెడ్డికి మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ లకు శాలువాతో సత్కరించిన BRS కౌన్సిలర్లు 18 వ వార్డ్ కౌన్సిలర్ వీరమని అంజి గౌడ్, 2 వార్డు కౌన్సిలర్ పొట్ట మురళి, 17వ వార్డ్ కౌన్సిలర్ పొట్ట మధు, BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్, జిల్లా నాయకులు నీల రవికుమార్ తదితరులు నాయకుల కు సన్మానం చేసినారు.

# ఎస్ ఐఆర్ బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎస్ ఐఆర్ బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం సాయి శివ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి. ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ చింతల వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. మాజీ మంత్రి వర్యులు జగదీష్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ...... బీహార్ ఎన్నికల కమిషన్ తీరుపై అనుమానం ఉంది. తేజస్వి యాదవ్ గెలుస్తాడని సర్వే లు చెప్పిన బిజెపి ఎలా గెలిచింది. దేవరకొండలో బీఆర్ఎస్‌కు ప్రజా మద్దతు ఉంది కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే దేవరకొండలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది లక్ష మంది చంద్రబాబులు, లక్ష మంది మోదీలు కలిస్తే వచ్చే హైబ్రిడ్ ముఖ్యమంత్రి రేవంత్ ప్రీమ్యాపింగ్ ప్రక్రియను అధికారుల గదుల్లో కూర్చొని నిర్వహించారు అధికారులే వినట్లేదని తన స్వభావాన్ని బయటపెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిట్లర్‌ను ఆదర్శంగా చెప్పుకునే మూర్ఖుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి ఇద్దరూ డ్రామా ఆడుతూ తిట్టుకుంటున్నారు డ్రామాలో భాగంగానే మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు రాకుండా చేశారు కేసీఆర్ ఇచ్చిన కరెంట్‌ను కూడా సక్రమంగా ఇవ్వలేకపోతున్నారు రోడ్లకు తట్టెడు మట్టి కూడా పోయలేదు ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం

**జయభేరి, పిడుగురాళ్ల, జూన్ 16 :**

ఐసిడిఎస్ పిడుగురాళ్ల ప్రాజెక్టు పరిధిలో గల లెనిన్ నగర్ 1 అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడుగురాళ్ల యూనిట్ సిడిపిఓ రాజేశ్వరి తో పాటు సూపర్వైజర్లు ఎస్. నాగమణి, శ్రీదేవి, అంగన్వాడి టీచర్ శ్రీదేవి, పద్మ, ఆనంద, సరళ, వెంకయమ్మ, హసీనా, అంగన్వాడి పిల్లలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల నుంచి కొనుగోళ్ల దాకా..

- సమగ్ర కార్యాచరణకు అధికారుల ప్రత్యేక కమిటీ
- రైతు వేదికల్లో విత్తనాలు, ఎరువుల పంపిణీ ..
- ఎరువులపైన కేంద్రం పైన ఎప్పటికప్పుడు ఒత్తిడి..
- ఎంపీలతో కలిసి కేంద్రం వద్దకు మంత్రుల టీం
- వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ :**



రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. ఎంసిఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్య సభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి , వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఇప్పటివరకు ఉన్న అనుభవాలు, రైతులు ఇబ్బంది పడకుండా చేపట్టాల్సిన చర్యలపై రైతు కమిషన్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వ్యవసాయ నిపుణులు ఇచ్చిన సలహాలు, సూచనలను సమీక్ష సమావేశంలో చర్చించారు.

రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా వచ్చే సీజన్ నుంచే కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ఇప్పుడే ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని అదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో పనిచేసే ఈ కమిటీలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, సివిల్ సప్లయిస్ మేనేజింగ్ డైరెక్టర్, ప్లానింగ్ విభాగం కార్యదర్శి ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. విత్తనాల పంపిణీ మొదలు పంట వేసినప్పటి నుంచే అన్ని గ్రామాల్లో రైతుల వివరాల నమోదు, పంటల వివరాల రికార్డులు, పంట ఉత్పత్తుల అంచనాలు, ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు వివిధ దశల్లో చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ కమిటీ ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంతో పాటు ఈ ప్రక్రియకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంటుంది. ఏ రైతు ఏ పంట వేశాడు.. ఏ గ్రామంలో ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో ఉన్నాయనే వివరాలు కచ్చితంగా క్షేత్ర స్థాయి పరిశీలనతో నమోదు చేయాలని చెప్పారు. కనీస మద్దతు ధరలు, కేంద్రం నిర్దేశించిన కోటాలను అనుసరించి రాష్ట్రంలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో అకాల వర్షాలు, తూకం, రవాణా, నిల్వ, మార్కెటింగ్ వంటి అంశాలపై ముందుగానే కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్న నేపథ్యంలో 7 రకాల సన్న వడ్ల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు. ఈ విత్తనాలను సబ్సిడీపై రైతులకు ఇవ్వాలని చెప్పారు. రైతు వేదికల్లోనే సన్న వడ్ల విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సన్న వడ్లు పండించే రైతుల పూర్తి డేటా సేకరించాలని, ధాన్యం దిగుబడిపై వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. రైతు వేదికలను ఇకపై రైతులకు ఉపయోగపడే కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతులు అక్కడే తమ వివరాలు నమోదు చేసుకొని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రతి రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖతో పాటు రెవెన్యూ, పోలీస్ విభాగాల నుంచి ఒక్కో అధికారి అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాల్లో వీటి నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను అదనపు కలెక్టర్లకు అప్పగించాలని ఆదేశించారు.

వ్యవసాయ శాఖలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచుకోవాలని సీఎం సూచించారు. ఏఐ ఆధారిత విధానాలను సమర్థంగా వినియోగించాలని చెప్పారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని విత్తనాల నుంచి కొనుగోళ్ల వరకు మొత్తం వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడం జిల్లా దమ్మపేట మండలంలో ప్రారంభించిన ఏఐ పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలు అధ్యయనం చేయాలని, రైతులకు ఉపయోగంగా ఉంటే మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని అన్నారు



## ప్రభుత్వ బడులకు బీఆర్ఎస్ అండ

- ఆరుగురు విద్యావాలింటీర్లకు వేతనం
- కిచెన్ షెడ్ల నిర్మాణం, మరమ్మత్తులకు చేయూత
- మాజీ కార్పోరేటర్లు, నాయకులతో కలిసి..
- స్కూల్స్ సందర్శించిన మాజీ మేయర్ జక్క
- బీఆర్ఎస్ నాయకుల ఔదార్యంపై ప్రజల హర్షం

**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలోని ప్రభుత్వ పాఠశాలలకు బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పోరేటర్లు, నాయకులు అండగా నిలిచారు. ఆరుగురు విద్యావాలంటీర్ల నియామకం చేసి, వారికి ప్రతి నెల వేతనం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. అలాగే మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా కిచెన్ షెడ్డుతో పాటు పీర్జాదిగూడ, పర్వతాపూర్ స్కూల్‌స్‌లలో కిచెన్ షెడ్ల మరమ్మత్తులు చేయిస్తామని హామీ ఇచ్చారు. నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పుఃన ప్రారంభమైన నేపథ్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మేడిపల్లి, పీర్జాదిగూడ హైస్కూల్‌స్‌ను, పర్వాతాపూర్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అయితే మూడు పాఠశాలలకు కూడా పూర్తి స్థాయిలో అడ్మిషన్లు వస్తున్నప్పటికీ సాంక్షన్ పోస్టులు లేని కారణంగా ప్రభుత్వ ఉపాధ్యాయుల నియామకం జరగడం లేదని ఆయా స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు మాజీ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మూడు స్కూల్‌స్‌లలోను ఆరుగురు విద్యావాలంటీర్ల నియామకం చేసి, వారికి ప్రతినెల వేతనం మాజీ కార్పోరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. మేడిపల్లి, పీర్జాదిగూడ, పర్వతాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ షెడ్డు నిర్మాణం, మరమ్మత్తులతో పాటు ఆరుగురు విద్యావాలంటీర్ల నియామకం, వేతనం బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల మధుకర్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్ స్వచ్ఛందంగా స్వీకరించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఔదార్యంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పేద, మద్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో సకల వసతులు కల్పించాలనే బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంకల్పం ఆదర్శనీయమని ఆయా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, శ్యామల శ్రీనివాస్, ఆంజనేయులు, కోనేటి వెంకట్, బుల్లెట్ శంకర్, అశోక్, మల్లం వెంకటేష్ గౌడ్, పాశం నరేందర్ రెడ్డి, సతీష్, అమర్ పటేల్, రాజు శెట్టి, కోల శ్రీనివాస్, వరికల శ్రీనివాస్, కిరణ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, అక్షిత్, తిరుమలేష్, రమేష్, శివరాజ్, సుభాన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**



కాప్రా డివిజన్ పరిధిలోని మహమ్మదీయ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు బద్రిద్దిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 మంది స్థానికులు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, మైనార్టీ రాష్ట్ర నాయకులు బద్రిద్దిన్, మైనార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మహమ్మదీయ కాలనీలో పెద్ద ఎత్తున యువత, ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసంతోనే ప్రజలు బీఆర్ఎస్‌వైపు ఆకర్షితులవుతున్నారని నాయకులు పేర్కొన్నారు.



## అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహణ..

- బుక్స్ విక్రయాలపై నారాయణ హై స్కూల్ వద్ద విద్యార్థి సంఘాల నిరసన

**జయభేరి, బోడుప్పల్ :**

మేడ్చల్ జిల్లా బోడుప్పల్లోని నారాయణ హై స్కూల్లో అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్నారని, అదేవిధంగా విద్యార్థులకు పుస్తకాలు విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్, అంబేద్కర్ స్టూడెంట్ యూనియన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. నారాయణ హై స్కూల్కు అవసరమైన అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పుస్తకాల పేరుతో డబ్బులు వసూలు చేస్తోందని విమర్శించారు. విద్యా శాఖ అధికారులు కార్పొరేట్ పాఠశాలలపై సరైన పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, యాజమాన్యాలతో కుమ్మక్కై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న ఇలాంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలను వెంటనే నియంత్రించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు.

## 24బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష



**జయభేరి, మేడ్చల్:**

11 ఏళ్ల క్రితం బాలికపై జరిగిన అత్యాచార కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ పోక్సో కేసును విచారించిన ప్రత్యేక న్యాయస్థానం, నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. అలాగే బాధితురాలికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.

## గ్రామీణ ఆరోగ్యానికి భరోసా ఆర్ఎంపీ, పీఎంపీలే

- ఆర్ఎంపీ, పీఎంపీలు లేని గ్రామీణ సమాజాన్ని ఊహించుకోలేం
- వారిపై దాడులు సరికాదు
- గ్రామీణ వైద్యులు సేవలు నిలిపేస్తే ఆరోగ్య వ్యవస్థ స్థంభించే ప్రమాదం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- 12 ఏళ్ల పాలన నేపథ్యంలో మానకొండూరులో ఆర్ఎంపీ, పీఎంపీలతో కేంద్ర మంత్రి "చాయ్ పే చర్చ"
- తమపై దాడులను అరికట్టాలని కేంద్ర మంత్రికి ఆర్ఎంపీల వినతి
- సంఘ భవనానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి

**జయభేరి, కరీంనగర్ :**



గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఆర్ఎంపీ, పీఎంపీలేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు లేని గ్రామీణ సమాజాన్ని ఊహించుకోలేమని చెప్పారు. అలాంటి వారిపై దాడులు చేయడం సరికాదని, ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కోరారు. గ్రామీణ వైద్యులు సేవలు నిలిపేస్తే ఆరోగ్య వ్యవస్థ స్థంభించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రధాని నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మానకొండూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఆర్ఎంపీ, పీఎంపీలతో "చాయ్ పే చర్చ" కార్యక్రమాన్ని నిర్వహించారు. మోదీ 12 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సమాజంలో అట్టడుగునున్న చిట్ట చివరి వ్యక్తికి సైతం సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ సిద్ధాంతమని, తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న మహనీయుడు మోదీ అని కొనియాడారు. మోదీ పాలనా విజయాలను వివరించడంతోపాటు ప్రజలకు మరింత మేలు చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవసరమైన సలహాలు సూచనలు తీసుకునేందుకు "చాయ్ పే చర్చ" వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లు ఫీల్డులో తమకు ఎదురవుతున్న సమస్యలను ఏకరవు పెట్టారు. కొంత మంది కావాలని తమపై అకారణంగా దాడులు చేస్తున్నారని వాపోయారు. తమపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. మానకొండూరు నియోజకవర్గంలో ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ల అసోసియేషన్ సంఘ భవనం లేదని, నూతన భవన నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఆర్ఎంపీలపై దాడులను ఖండించారు. "ఆర్ఎంపీ, పీఎంపీలతో సమాజానికి మంచి జరుగుతోందే తప్ప నష్టం జరగడం లేదు. తక్కువ ఖర్చుతో కుటుంబ సభ్యుల్లా మెలుగుతూ వైద్య సేవ అందిస్తున్నది ఆర్ఎంపీలే. ఆర్ఎంపీలు లేని సమాజాన్ని ప్రజలు ఊహించుకోలేరు. అలాంటి వారిపై దాడులు చేయడం సమర్థనీయం కాదు. ఆర్ఎంపీలు 10 రోజులు తమ సేవలను నిలిపివేస్తే గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా స్థంభించిపోవడం ఖాయం.

గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నది ఆర్ఎంపీలే." అని చెప్పారు. మోదీ పనితీరు గురించి మాట్లాడుతూ... "మోదీ విజన్ ఉన్న నేత. 10 ఏళ్ల ముందు ఈ దేశం ఎలా ఉంటుందో ఆలోచించి అందుకు అనుగుణంగా కార్యక్రమాలు చేపడతారు. డిజిటల్ విప్లవం అందులో భాగమే. 10 ఏళ్ల ముందు జన్ ధన్ ఖాతాలను ఓపెన్ చేసి డిజిటల్ లావా దేవీలను ప్రారంభిస్తే అందరూ హేళన చేశారు. ఇయాళ ఏమైంది? రోడ్డుపై చాయ్ అమ్ముకునే వ్యాపారాలు కూడా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా లావా దేవీలు జరుపుతున్నారు. ఒక్క రూపాయి అవినీతికి తావు లేకుండా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదును దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుడి ఖాతాలోనే పడుతోంది." అని చెప్పారు. 12 ఏళ్ల పాలనలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగిన అభివృద్ధిపైనా మాట్లాడారు. తన ఏడేళ్ల ఎంపీ పదవీ కాలంలో రూ.22 వేల కోట్లకు పైగా నిధులొచ్చాయన్నారు. విద్య, వైద్య, మౌలిక సదుపాయాల రంగాలకు పెద్ద ఎత్తున నిధులిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోనూ బీజేపీ సర్కార్ వస్తే... కేంద్ర నిధులు దుర్వినియోగం కాకుండా ఉంటాయన్నారు. "మా ప్రాధాన్యత విద్య, వైద్యం. పేద వాడికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తాం. మానకొండూరు లో ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్లకు సంక్షేమ భవన్ విషయంలో ల్యాండ్ చూపిస్తే సంఘ భవన నిర్మాణానికి తప్పకుండా ఆర్థిక సాయం అందిస్తా." అని చెప్పారు. అందరికీ ఇచ్చారు అధికారం... ఈసారి బీజేపీకి ఇవ్వండి అవకాశం అంటూ అభ్యర్థించారు.

## దిల్సుఖ్నగర్లో ఉద్రిక్తత

- మరోసారి రోడ్డు పైకి వచ్చిన నిరుద్యోగులు

**జయభేరి, హైదరాబాద్ :**

మంగళవారం సాయంత్రి దిల్ సుఖ్ నగర్ లో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగులు ఒక్కసారిగా రోడ్డు మీద నిరసనకు దిగారు. సమాచరం అందుకున్న పోలీసులు భారీగా అక్కడకు చేరుకుని యువకులను అడ్డుకున్నారు. నిరుద్యోగులు డప్పు చప్పుళ్ళతో నిరసన తెలిపారు. పోలీస్ ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. 5 వేల పోస్టులు కాదు.. 20 వేల కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



భార్య : ఆలేటి బాలీశ్వరి
కుమారుడు : ఆలేటి రమేశ్
PA to Uppal MLA
కోడలు : ఆలేటి సంధ్య
మనవడు : ఆలేటి నిహన్స్, మనవరాలు : ఆలేటి యశ్న
కుమార్తె, అల్లుడు : మంజుల, వంగపల్లి కనకయ్య
మనవరాలు : రక్షిత, హర్షిత, అక్షయ, మనవడు : హర్షవర్ధన్



# కెమిస్ట్రీ అదిరిపోతే సక్సెస్సే..


రజినీకాంత్ నటించి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న చిత్రం 'కబాలి'. 2016లో విడుదలైన ఈ సినిమా, అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ చిత్రంలో రజినీకాంత్ వయసు 65 ఏళ్లు కాగా, ఆయన భార్య 'కుముదవల్లి' పాత్రలో నటించిన రాధికా ఆప్టే వయసు కేవలం 29 ఏళ్లు. అంటే వీరిద్దరి మధ్య దాదాపు 35 ఏళ్ల వయసు వ్యత్యాసం ఉంది. తెరపై వారి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా, సినిమా విజయానికి ఒక ప్రధాన కారణంగా నిలిచింది. పా. రంజిత్ దర్శకత్వంలో వచ్చిన 'కబాలి', ఒక వయసు పైబడిన గ్యాంగ్‌స్టర్ కథ. జైలు జీవితం తర్వాత తన కుటుంబం కోసం వెతకడం, తన శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవడం వంటి అంశాలతో ఈ చిత్రం సాగుతుంది. రూ. 100 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, ప్రపంచ వ్యాప్తంగా రూ. 650 కోట్లకు పైగా వసూళ్లను సాధించి రికార్డులు సృష్టించింది. కేవలం భారత్‌లోనే కాకుండా, అమెరికా, మలేషియా, గల్ఫ్ దేశాల్లో కూడా రజినీకాంత్ తన ప్రభావాన్ని చూపారు. సుమారు 8,000 నుంచి 10,000 స్క్రీన్లలో విడుదలైన ఈ చిత్రం, విడుదలకు ముందే టీజర్, ట్రైలర్‌లతో అంచనాలను తలకిందులు చేసింది. ముఖ్యంగా కబాలి పాత్రలో రజినీకాంత్ చూపిన నటన, హుందాతనం అభిమానులకు పండుగలా అనిపించింది. రాధికా ఆప్టే తన పాత్రలో ఒదిగిపోయి నటించడం కూడా సినిమాకు ప్లస్ అయ్యింది. ఇద్దరు నటుల మధ్య వయసు వ్యత్యాసం ఉన్నప్పటికీ, కథకు అనుగుణంగా వారి పాత్రలను దర్శకుడు తీర్చిదిద్దిన తీరు అద్భుతం. రజినీకాంత్ కెరీర్‌లో అత్యంత భారీ విజయాల్లో ఒకటిగా 'కబాలి' నిలిచిపోయింది. ఒక సీనియర్ స్టార్ మరియు యంగ్ హీరోయిన్ కాంబినేషన్ బాక్సాఫీస్ వద్ద విజయాన్ని సాధిస్తుందని ఈ సినిమా మరోసారి నిరూపించింది.



# ఇంటి నుంచే సినిమా తీశా!

దేశం గర్వించదగ్గ దర్శకుల్లో సింగీతం శ్రీనివాసరావు ఒకరు. పుష్పకవిమానం, విచిత్రసోదరులు, మైఖేల్ మదనకామరాజు, ఆదిత్య 369, భైరవద్వీపం, వెల్కం ఒబామా.. ఇప్పుడు 'సింగ్ గీతం'. అన్నీ ప్రయోగాత్మక చిత్రాలే. ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పై బహుశా ఆయన చేసినన్ని ప్రయోగాలు ఏ దర్శకుడూ చేయలేదేమో. మాటల్లేకుండా 'పుష్పక విమానం' వంటి క్లాసిక్‌ని తీసిన సింగీతం.. తాజాగా 'మాటలే పాటలుగా మారితే?' అనే కాన్సెప్ట్‌తో 'సింగ్ గీతం' సినిమా తెరకెక్కించారు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ పతాకాలపై నాగ్ అశ్విన్ నిర్మించిన ఈ చిత్రం తాజాగా విడుదలై థియేటర్లలో ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా సింగీతం ప్రత్యేకంగా మాట్లాడారు. ఇది నా 40ఏళ్ల కల. ప్రతి మాటనూ పాడుతూ చెప్పే సినిమా చేయాలని కలలు కన్నాను. దశాబ్దాలుగా ఈ కథ నాతోనే ప్రయాణించింది. చివరకు నాగ్‌అశ్విన్ దృష్టికి వెళ్లింది. నా ఆలోచనను ఆయనెంతో ఇష్టపడి, అభిరుచితో ముందుకు తీసుకెళ్లారు. ఆయన సహకారం లేకపోతే ఈ సినిమా రూపుదాల్చేది కాదు. ఈ సినిమా క్రెడిట్ మొత్తం నాగ్‌అశ్విన్‌కే చెందుతుంది. నేనే ఈ కథను తెరకెక్కించాలనేది నాగ్‌అశ్విన్ అభిమతం. నాలో దర్శకత్వం వహించాలనే ఉత్సాహం ఉన్నా కూడా, వయసు సహకరించదు. దాన్ని దృష్టిలో పెట్టుకొనే సాంకేతిక సహకారంలో ఆన్‌లైన్‌లో సినిమాను తెరకెక్కించే విధానాన్ని నాగ్‌అశ్విన్ ఏర్పాటు చేశారు. కెమెరాలు, మానిటర్లు.. ఇలా అన్నీ నాకు కనెక్టయి ఉండేవి. హోమ్ థియేటర్‌లో కూర్చొని లొకేషన్‌ని ప్రత్యక్షంగా చూస్తూ మొత్తం ఇంటి నుంచే సినిమాను డైరెక్ట్ చేశాను. ఇది అద్భుతమైన మేనేజ్‌మెంట్. ఇలాంటి విధానాన్ని సాధ్యం చేసింది నాగ్ అశ్విన్ మాత్రమే. ఈ సినిమాలో పాటల ద్వారా కథ చెప్పాలి కాబట్టి, నటీనటుల ఎంపిక విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. ఇందులో నటించిన కళాకారులంతా స్వయంగా పాటలు పాడారు. సాధారణంగా సినిమాకు ప్లేబ్యాక్ సింగర్లుంటారు. కానీ ఈ సినిమాకు నటులే గాయకులు. ఇది జెన్‌జీ ప్రేక్షకుల కోసం రూపొందించిన సినిమా. చదువుకునే రోజుల్లో తెలుగు సినిమాలు మాత్రమే చూసేవాడ్ని. మద్రాస్ వెళ్లాక, తెలుగుతోపాటు తమిళ సినిమాలు కూడా చూడటం మొదలుపెట్టాను. ఆ టైమ్‌లోనే నా దృష్టి హాలీవుడ్ సినిమాలపై మళ్లింది. చివరకు హాలీవుడ్ సినిమాకు అడిక్ట్ అయిపోయాను. గాన్ విత్ ది విండ్, ఫ్రం హియర్ టు ఎటర్నిటీ వంటి ఆస్కార్ క్లాసిక్స్ మళ్లీ మళ్లీ చూసేవాడ్ని. ఆ సినిమాల ప్రభావం నాపై చాలావుంది. ఆ తర్వాత జపాన్, ఇరాన్, మెక్సికో, శ్రీలంక తదితర దేశాలకు చెందిన సినిమాలు కూడా చూడటం మొదలుపెట్టాను. హాలీవుడ్ సినిమాలకంటే అవి నన్ను ఎక్కువ ఆకర్షించాయి. రీసెంట్‌గా వచ్చిన సినిమాల విషయానికొస్తే.. కాంతార, పుష్ప 2 సినిమాలు నన్నెంతో ఆకట్టుకున్నాయి. 'కాంతార' చాలా గొప్ప సినిమా. ఇక 'పుష్ప 2'లో హీరో పాత్ర చిత్రణ నాకెంతో నచ్చింది.

# ఆగస్టు నుంచి నిరవధికంగా 'కల్కి 2'



ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' సినిమా దేశవ్యాప్తంగా భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. దాదాపుగా 11వందలకోట్ల వసూళ్లను ఈ సినిమా రాబట్టింది. దాంతో 'కల్కి2'పై ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే 'కల్కి 2' రెండు షెడ్యూల్స్ పూర్తిచేసుకున్నది. అయితే.. ఎక్కువ భాగం ప్రభాస్ లేని సన్నివేశాలనే దర్శకుడు నాగ్‌అశ్విన్ చిత్రీకరించారు. ఇక ఆగస్ట్ నుంచి ప్రభాస్ సన్నివేశాలను షూట్ చేసేందుకు నాగ్‌అశ్విన్ ప్లాన్ చేస్తున్నారట. ఆగస్ట్ రెండోవారం నుంచి మొదలయ్యే ఈ షెడ్యూల్ మూడు నెలలపాటు నిరవధికంగా జరుగుతుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే 'ఫౌజీ' షూటింగ్‌ని దాదాపుగా పూర్తి చేసిన ప్రభాస్.. ఆగస్టు నుంచి 'కల్కి 2'కు డేట్స్ ఇచ్చేందుకు అంగీకరించినట్టు తెలిసింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి షూటింగ్ మొత్తం పూర్తవుతుందట. పోస్ట్ ప్రొడక్షన్, వీఎఫ్ఎక్స్ పనులు పూర్తి చేసి, 2027 సెప్టెంబర్‌లో సినిమాను విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం.

# సేవ్ ది టైగర్స్ సీజన్ 3 ప్రీమియర్‌లో సెలబ్రిటీల సందడి..



మహి వి రాఘవ్ డైరెక్ట్ చేసిన పాపులర్ వెబ్ సిరీస్ సేవ్ ది టైగర్స్ ఫ్రాంచైజీలో సేవ్ ది టైగర్స్ సీజన్ 3కి కూడా వస్తుందని తెలిసిందే. సేవ్ ది టైగర్స్ సీజన్ 3 పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం జియో హాట్ స్టార్‌లో జూన్19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ప్రియదర్శి అండ్ టీం ప్రీమియర్స్‌లో సందడి చేసింది. సేవ్ ది టైగర్స్ 3 ప్రీమియర్ సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఏఎంబీ సినిమాస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ప్రీమియర్‌కు సేవ్ ది టైగర్స్ టీంతోపాటు పలువురు సెలబ్రిటీలు సందడి చేశారు. ప్రియదర్శి, వెన్నెల కిషోర్, జోర్దార్ సుజాత, కృష్ణ చైతన్య, దేవియాని శర్మ, అభినవ్ గోమటం, పావని గంగిరెడ్డి, కామాక్షి భాస్కర్లతోపాటు హీరో సందీప్ కిషన్, కామాక్షి భాస్కర్ల, రాగ్ మయూర్, బిగ్ బాస్ తెలుగు 5 విన్నర్ వీజే సన్నీ, బిగ్ బాస్ సీజన్ 9 విన్నర్ కళ్యాణ్ పడాలా, చైతన్య రావు, వెంకటేష్ కాకుమాను, కార్తిక్ రత్నం, ఆదిత్య మండల, శ్రీనాథ్ మాగంటి, జబర్దస్త్ కమెడియన్ ముక్కు అవినాష్, నిరుపమ్, కిరీటి దామరాజు, మానస్ పాల్గొన్నారు. మీడియాతో చిట్‌చాట్, గెట్ టు గెదర్స్‌లో పాల్గొన్నారు. రెడ్ కార్పెట్‌పై ఈ సెలబ్రిటీలంతా సందడి చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. రెండు ప్రపంచాలను ఢీకొట్టిన గర్జన..దీన్ని దైవ ప్రణాళిక అనండి లేదంటే స్వచ్ఛమైన విధి అనండి... అందరి దృష్టిని ఆకర్షించడానికి, అనూహ్య విజయం సాధించడానికి టైగర్స్ తిరిగి వచ్చారు.. అంటూ రిలీజ్ చేసిన ట్రైలర్ ఇప్పటికే సీజన్ 3పై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ప్రదీప్ అద్వైతం, మహి వీ రాఘవ్ క్రియేషన్‌లో రాబోతున్న సీజన్ 3ని శ్రీరామ్ ఎరగం డైరెక్ట్ చేస్తుండగా.. అజయ్ అరసాడ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ సిరీస్ యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌ను అందరికీ కనెక్ట్ అవుతూ.. దక్షిణాదిలోనే కాదు..ఇండియా మొత్తంలో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ షోగా నిలిచి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది.

# ప్రియుడితో బ్రేకప్ అయ్యిందా?

అప్పుడు సునయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వ్యక్తి చేయి పట్టుకున్న ఫోటోను షేర్ చేస్తూ, త్వరలోనే తన జీవిత భాగస్వామిని పరిచయం చేస్తానంటూ సంకేతాలు ఇచ్చింది. ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో పెళ్లి వార్త కూడా వినిపిస్తుందని చాలామంది భావించారు. అయితే తాజాగా పరిస్థితి పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. సునయన తన సోషల్ మీడియా ఖాతాల నుంచి నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలు, ప్రియుడితో ఉన్న పోస్టులు, సంబంధాన్ని సూచించే పలు చిత్రాలను తొలగించినట్లు నెటిజన్లు గుర్తించారు. దీంతో వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయా? లేక నిజంగానే బ్రేకప్ జరిగిందా? అనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. సోషల్ మీడియాలో సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పోస్టులను తొలగించడం తరచుగా చర్చనీయాంశంగా మారుతుంది. ఈ నేపథ్యంలో సునయన కూడా తన సంబంధానికి సంబంధించిన ఫోటోలను డిలీట్ చేయడంతో, పెళ్లికి ముందే ఈ ప్రేమకథకు ముగింపు పడిందని కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎలాంటి నిర్ణయానికి రావడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు ఈ ప్రచారంపై సునయన స్పందించలేదు. ఆమె మౌనం పాటించడంతోనే ఈ వార్తలు మరింత వేగంగా వ్యాపిస్తున్నాయి. అభిమానులు కూడా అసలు విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కన్నడ చిత్రంతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, తెలుగులో పలు చిత్రాల ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. 'కుమార్ వర్సెస్ కుమారి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన సునయన, ఆ తర్వాత '10th Class', 'మిస్సింగ్', 'వేటాడు వెంటాడు', 'ఎంతవరకు ఈ ప్రేమ', రాజ రాజ చోర, లత్తి వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889**. **PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com**, **www.jayabheridaily.com**